తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

జాతీయ దిన ప్రతిక

RNI. TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
26 జులై 2026
సంపుటి 03
సంచిక 285
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




## నేటితరం యువత ఆలోచనాపరులు

- వారిని అర్థం చేసుకుని ప్రేమగా చర్చించాలి
- ఆదేశాలతో కాదు..అర్థవంతమైన చర్చలతో సాగాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు

➢ 2వ పేజీలో..

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జులై 25 తరంగాలు న్యూస్: రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , 40 శాతం వరకు ఎ÷-లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని

➢ మిగతా 2వ పేజీలో..

# విద్యార్థులే నిజమైన దేశభక్తులు

- ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్
- రాహుల్, ప్రియాంకల హర్షం

న్యూఢిల్లీ,జులై 25తరంగాలు న్యూస్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ చెబుతూ, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు. విద్యార్థులు తమ హక్కుల కోసం, పారదర్శకమైన విద్యా వ్యవస్థ కోసం చేసిన పోరాటం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని రాహుల్ పేర్కొన్నారు. వారి ఐక్యత, పట్టుదల చూస్తే గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ పరిణామం విద్యా రంగంలో సంస్కరణలకు దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'విద్యార్థులపై ఎవరైతే దాడి చేసి, వారిని కొట్టి, వారిపై కాల్పులు జరిపారో, వారందరికీ శిక్ష పడాల్సిందే. ఈ విషయాన్ని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు. అలాగే, దేశ విద్యార్థుల గౌరవం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భారత ప్రధానమంత్రి దాడులకు గురైన విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల

➢ మిగతా 2వ పేజీలో..



# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

- అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి
- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై25తరంగాలు న్యూస్ చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో

➢ మిగతా 2వ పేజీలో..



# కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై25 తరంగాలు న్యూస్ నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని

➢ మిగతా 2వ పేజీలో..

# ధర్మేంద్ర రాజీనామాతో జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత

- మరోమారు రెచ్చిపోయి పోలీసులపై రాళ్ల దాడి
- ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు
- సంబరాల్లో మునిగిపోయిన విద్యార్థులు

న్యూఢిల్లీ,జులై 25 తరంగాలు న్యూస్‌కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రకటించిన వెంటనే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. నిరసనకారులు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. నిరసనకారుల రాళ్లదాడిలో ఇద్దరు పోలీ సులు గాయపడ్డారు. వారి తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ పోలీసులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. ఈ నేపథ్యంలోనే జంతర్ మంతర్ వద్ద అదనపు బలగాలు మోహరించాయి. ప్రస్తుతం అక్కడి పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు సమాచారం. మరోవైపు విద్యార్థులు సంబరాల్లో మునిగిపో యారు. అభిజిత్‌ను అభినందిస్తూ భుజాలపైకి ఎత్తుకున్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హర్షం వ్యక్తం చేశారు.



ప్రజాస్వామ్యం, విద్యార్థులు సాధించిన విజయంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను

➢ మిగతా 2వ పేజీలో..

# మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ,జులై 25 : ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకా రపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై

➢ మిగతా 2వ పేజీలో..

# కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## నేటితరం యువత ఆలోచనాపరులు

న్యూఢిల్లీ,జూలై25 నేటితరం యువత ఆలోచనాపరులని, వారిని అర్థం చేసుకుని ముందుకు సాగాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ నేటి యువతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి తరం మార్గదర్శకత్వం లేనిదో లేదా దారి తప్పినదో కాదని స్పష్టం చేశారు. వారిని అర్థం చేసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం కాకుండా అర్థవంతమైన చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల నిరసనలతో వాతావరణం అత్యంత వేడెక్కిన తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'విశ్వ మాంగల్య సభ' కార్యక్రమంలో మాట్లాడిన మోహన్ భగవత్ తరాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాన్ని ప్రస్తావించారు. 'మేము యువకులుగా ఉన్నప్పుడు విధేయత చూపించే వాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. నేటి తరం ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉంది. కాబట్టి మనం వారికి ప్రతి విషయాన్ని కారణాలతో సహా వివరించాల్సి ఉంటుంది. వారిపై ఎనలేని ప్రేమను చూపిస్తూ, వారితో సమయం గడపాలి. కుటుంబాల్లో సంభాషణలు తగ్గిపోతుండటం ఆందోళనకరం. యువత నమ్మకాన్ని గెలవాలంటే హుకుం జారీ చేయడం కాదు, వారితో మాట్లాడాలి. వారికి ఓ ఆత్మీయ భావన కలిగించాలి. ఆదేశాలు జారీ చేయడం కాకుండా చర్చలు జరిపి, ఒక ఏకాభిప్రాయానికి రావడం ముఖ్యం అని భగవత్ పిలుపునిచ్చారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనల గురించి భగవత్ ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన చేయకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇతర రాష్ట్రాలకు కూడా పాకిన ఈ సీజేపీ నిరసనలపై ఆయన ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ముఖ్యంగా జూలై 20న పార్లమెంట్ సమీపంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలు ప్రజా ఆగ్రహాన్ని మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. మోహన్ భగవత్ గారు, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా మీరు పాటిస్తున్న మౌనం మీ ఉపన్యాసాల కంటే చాలా శక్తివంతంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.

## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

## ధర్మేంద్ర రాజీనామాతో జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత

సాధించిన విజయంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలిసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక త్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా

లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఐతో ఉన్న భయాలు తొలగించాలి

- **అపోహలు తొలగిస్తేనే భవిష్యత్**
- **మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు**

న్యూయార్క్,జూలై25 ప్రపంచమంతా ఏఐ నామస్మరణ వినిపిస్తున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐటీ రంగంలో మానవ ఉద్యోగాలను భర్తీ చేస్తుందనే నిరంతర భయాల కారణం గా ప్రజలు ఏఐ రంగంపై విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు. వారి విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే కొన్ని చర్యలు తీసుకోక తప్పదని వ్యాఖ్యానించారు. ఉదాహరణకు ఒక సంస్థ డేటా సెంటర్‌ను నిర్మిస్తున్నట్లయితే.. స్థానిక ప్రజలకు అది ఎంత ఉపయోగకరమో వివరించాలన్నారు. అప్పుడే వారు దాని అవసరాన్ని గుర్తిస్తారన్నారు. ప్రస్తుతం ఉత్పాదకతను మెరుగుపరచడానికి మాత్రమే కాకుండా ఇతర పనులకు కూడా కృత్రిమ మేధను వినియోగిస్తున్నారని సత్యనాదెళ్ల అన్నారు. దీంతో రాబోయే ఏఐ యుగం.. మునుపటిలా కాకుండా భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. మానవుల పరిజ్ఞానం, సృజనాత్మకత కు ఏఐ సాంకేతికత కలిస్తేనే భవిష్యత్ సంస్థలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఏఐని స్వతంత్ర మేధస్సుగా చూడకూడదని.. మానవ ఆలోచనలను పెంచే, ప్రజల లక్ష్యాల సాధనకు దోహదపడే టూల్‌గా చూడాలన్నారు. ఉద్యోగాల నుంచి కార్మికులను తొలగించి వారి స్థానంలో ఏఐని తీసుకురాకుండా.. మానవ సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ సాంకేతికతను ఉపయోగించాలని కంపెనీలకు ఆయన సూచించారు. మానవులు, ఏఐ వ్యవస్థలు ఒకరి నుంచి ఒకరు నిరంతరం నేర్చుకోగల దశలోకి ప్రస్తుత వ్యాపారాలు ప్రవేశిస్తున్నాయన్నారు. కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి.. మంచి వేతనాలు నిర్ణయించడానికి కూడా ఏఐని వినియోగించాలని సూచించారు.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.

# విద్యార్థులే నిజమైన దేశభక్తులు

ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

- **గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం**
- **ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే**

న్యూఢిల్లీ,జూలై25: నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

- **మూడేళ్ల పాటలు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన**
- **సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు పెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ**

న్యూఢిల్లీ,జూలై25: హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూడని కోరారు. 'ఎండ్ హెచ్-1బీ వీసా యాక్ట్' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్-1బీ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చారు. అంతే గానీ అర్హత ఉండి కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు లభ్యమయ్యే విదేశీ శ్రామికులతో భర్తీ చేయడానికి కాదు. నేను తీసుకువచ్చిన బిల్లు హెచ్-1బీ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడుతుంది. అందులోని లొసుగుల్ని ఉపయోగించుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం మూడేళ్ల పాటు వీసా జారీని నిలిపివేసి, కఠిన నిబంధనలతో మళ్లీ కొత్తగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావాలని కోరారు. కొన్ని నెలల క్రితం రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఎలీ క్రేన్ ప్రతినిధుల సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 85,000 వీసాలను తగ్గించాలని.. లాటరీ విధానం కాకుండా అత్యధిక జీతం ఇచ్చే వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని.. హెచ్-1బీ వీసాదారులు భార్యాపిల్లలను అమెరికాకు తీసుకురావడంపై నిషేధం విధించాలనే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. అయితే ఇది ఉభయసభల్లో ఆమోదం పొందిన తరవాతనే బిల్లుగా మారనుంది.

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

- **కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి**
- **మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం**
- **కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**

హైదరాబాద్,జులై 25:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం, 26 జూలై, 2026


## 26వ తేదీతో రిజిస్ట్రేషన్‌కు ముగింపు..

• డిగ్రీ అడ్మిషన్లు పొందాలని సూచన ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.25, తరంగాలు:** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న (దోస్త్ ) ప్రత్యేక విడత కౌన్సిలింగ్‌లో ఈనెల 26వ తేదీతో రిజిస్ట్రేషన్ గడువు ముగియనుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు, తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈనెల 26వ తేదీలోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 27 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చన్నారు. కళాశాలలో బీఏ (కంప్యూటర్ అప్లికేషన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంపీసీఎస్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఇతర కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులు కూడా వెబ్ ఆప్షన్ల ద్వారా కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు, కోరారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు...

• హక్కుల సాధనకు ఏకలవ్యుని స్ఫూర్తితో పోరాడాలి: కేతిరి ఉప్పలయ్య





**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.25, తరంగాలు:** తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కట్ట పాపయ్య అధ్యక్షతన ఏకలవ్య జయంతి ఉత్సాహం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి ఉప్పలయ్య రాయపురం సంపత్ పేరం బక్కయ్య పాల్గొని మాట్లాడుతూ మహాభారతంలో కుట్రతో వివక్షతో ఏకలవ్య మహారాజులకు తీవ్ర అన్యాయం చేసినారు నాటి పాలకులు నేటి యువత వారి హక్కుల కోసం ఎంతటి వారినైనా ప్రధాని నైనా ఎదిరించడానికి కొనియాడారు ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, ప్రధాన కార్యదర్శి కోనేటి సంపత్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గుత్ప విజేందర్, మాజీ సర్పంచ్ గుత్ప మనీ రమేష్,కోనేటి వెంకన్న, గుత్ప నాగయ్య, మాదగాని వెంకన్న, పేరం చిన్నబక్కయ్య, పేరం భద్రయ్య, పేరం ఉప్పలయ్య, దాసరి శ్రీను, తిరుపతి సురేష్, ఏకలవ్య కులస్తుల పాల్గొన్నారు.

## రొంపెడ్, కొమరారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల, సిబ్బంది కొరత

• రోగులకు అనుగుణమైన మందులు సరఫరా చేయాలి.
• మౌలిక వసతులు కల్పించాలని - సిపిఎం డిమాండ్




**ఇల్లందు ప్రతినిధి జులై 25,( తరంగాలు):** ఇల్లందు మండలం రొంపేడు, కొమరారం ఆరోగ్య కేంద్రాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గుర్తించిన సమస్యలు ఇద్దరు డాక్టర్లు అవసరం ఉండగా డిప్యూటేషన్ పై ఒక్కొక్క డాక్టర్ ఉన్నారు. సరిపడా సిబ్బందిని కూడా నియమించలేదు, కొమరారం రొంపేడు కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనునిత్యం 50 నుండి 100 మంది అవుట్ పేషెంట్లు వైద్య సహాయం పొందుతున్నారు. గిరిజన గ్రామాలు గా ఉన్న ఈ ప్రాంతాల్లో కూలి, నాలి చేసుకుని జీవనం సాగిస్తున్న గిరిజనులు వైద్యం పైనే ఆధారపడి ఉంటారు. ఇలాంటి చోట సరిపడా డాక్టర్లు, మందులు, సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్న వారిపైనే ఒత్తిడి పడి వైద్యం అందించడంలో సమస్యలు ఉత్పన్నమవుతాయని సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు తెలిపారు. రొంపెడు, కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సర్వే చేసిన అనం తరం వారు మాట్లా డుతూ, ఆదివాసి గిరిజన గ్రామాలు కూలి పై ఆధార పడి జీవిస్తున్న ప్రజలు ప్రైవేటు వైద్యం పొందలేక సర్కారు దవాఖానా నే నమ్ముకొని బతుకులు ఈడుస్తున్నారు. అలాంటి వారిని ప్రభుత్వమే భరోసా నిస్తు వైద్యం అందించాలి. అంబులెన్సు అందుబాటులో ఉండదు, ప్రాథమిక అరకొర చికిత్స మాత్రమే ఈ పీహెచ్సి లు అందిస్తున్నాయి. కాబట్టి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు, పార మెడికల్ సిబ్బందిని తక్షమే భర్తీ చేయాలి. సరిపడా మందులు సరఫరా చేయాలి. కొమరారం పీహెచ్సీ కి కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ , మండే మోహన్ రావు ,ఖాదర్, ప్రముఖ న్యాయవాది సుడిగాలి వెంకట నరసయ్య, సత్యనారాయణ కోరి, నయీం బేగ్, సలీమా, వెంకన్న, నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు

# బోనాల పండుగ ప్రతీక



• బీరన్న బోనాల వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ ప్రతినిధి , జూలై 25, తరంగాలు :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. వరంగల్ నగరంలోని బీరన్న బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, భక్తులతో కలిసి సంప్రదాయబద్ధంగా అమ్మవారికి పూజలు చేసిన ఆయన, అనంతరం స్వయంగా తలపై బోనం ఎత్తుకొని బీరన్న స్వామివారికి సమర్పించి తన భక్తిని చాటుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో "జై బీరన్న" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని, రాష్ట్రంలో సుభిక్షం నెలకొనాలని బీరన్న స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.





### అంబులెన్స్ సేవలను ప్రారంభించిన

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూలై.25, తరంగాలు:** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా ఈసీఐఎల్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల సహకారంతో మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అందించిన అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఐసీయూ అంబులెన్సు శనివారం ఘనంగా ప్రారంభించారు. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఐసీయూ అంబులెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రమాదాలు,గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు,ప్రసూతి అత్యవసరాలు వంటి సందర్భాల్లో రోగులను మెరుగైన వైద్య కేంద్రాలకు సురక్షితంగా తరలించేందుకు ఈ అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అత్యవసర వైద్య సేవలు పొందడంలో ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ అంబులెన్స్ అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజారోగ్య సేవలను బలోపేతం చేయడంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఈ దిశగా సహకారం అందించిన ఈసీఐఎల్ సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వ రంగ సంస్థలు తోడ్పాటు అందించడం అభినందనీయమని, సమాజ అభివృద్ధికి ప్రభుత్వం-- ప్రభుత్వ రంగ సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఇన్చార్జి వేణుబాబు,హెచ్ ఆర్ మేనేజర్ ప్రదీప్ చక్రవర్తి, ఎండి ఇస్మాయిల్, సాంబమూర్తి మహిపాల్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, డాక్టర్ వెంకట రాములు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యాంసుందర్ శర్మ, మహబూబాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, చీకటి మహేష్, సింగారపు సతీష్,దారా ఇందు భారతి, రాధాపటేల్, పద్మావతి,బోగోజు నాగేశ్వరావు చారి, నరసింహారెడ్డి, ఉప్పునూతల రమేష్, చెల్పూరి వెంకన్న, సురేష్,శ్యామ్,దిడ్డి మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రేరణాత్మక శిక్షణ...



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూలై. 25, తరంగాలు:** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో శనివారం ప్రముఖ వ్యక్తిత్వ అభివృద్ధి నిపుణులు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, హిప్నో మైండ్ వ్యవస్థాపకులు ఎం.ఎల్. రాజు విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ మరియు వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్. రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, సమయపాలన, నిరంతర సాధన ఎంతో అవసరమని వివరించారు. ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి కష్టపడి పనిచేస్తే జీవితంలో అత్యున్నత విజయాలను సాధించవచ్చని ప్రేరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ఎం.ఎల్. రాజు చెప్పిన ఉదాహరణలు, జీవిత అనుభవాలు, ఉత్సాహపరిచే సందేశాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం విద్యార్థులు ఎంతో ఆసక్తిగా, ఏకాగ్రతతో విని, పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని అన్నారు. ఇటువంటి మోటివేషన్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



THARANGALU DAILY NEWS
ఆదివారం, 26 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ప్రజాస్వామ్యం గెలిచింది

- తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహా రావు



**ఇల్లందు ప్రతినిధి జులై 25,( తరంగాలు ):** ఆందోళనతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం నీట్ ఎగ్జాం ని రద్దు చేయాలి నీట్ ఎగ్జాం ద్వారా ఎంబిబిఎస్ చదవాలని నిబంధనలు తీసివేయాలన్నారు. సామాన్య పేద ప్రజలు ఎంబిబిఎస్ చదవాలంటే నీట్ ఎగ్జాం కోసం సంవత్సరాలు కోర్సులు చేసి లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎగ్జామ్ రాస్తున్నారు. ఆఖరికి పేపర్ లికులతో సామాన్య ప్రజల కు విద్య అందకుండా ఎంబీబీఎస్ చదివే అర్హతని కోల్పోతున్నారు అని తెలిపారు. సామాన్య ప్రజలందరూ ఎంబీబీఎస్ చదవాలంటే నీట్ ఎగ్జాం నిబంధనలు తొలగించాలని, బైపీసీ చదివిన తర్వాత మార్కుల ఆధారంగా వారికున్న అర్హతను పట్టి ఎంబిబిఎస్ చదివి అవకాశాన్ని కల్పించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఏ ప్రభుత్వం మనుగుడా సాగదని, యువత, విద్యార్థులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు లీకేజీ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలన్నారు. రేపటి భవిష్యత్తు విద్యా వ్యవస్థది, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పారదర్శకత వహించాలి,ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారంలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఓ ప్రకటనలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహా రావు కోరారు.

## ఉద్యోగాలు ఊడుతాయంటే ఏఐ విజయం ఎవరికి కావాలి : సత్య నాదెళ్ల



జులై 25, టమెట్రో ఉదయం

కృత్రిమ మేథపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగాలు పోతాయనే భయమేనని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన.. ఏఐవల్ల నాలెడ్జ్ ఆధారిత ఉద్యోగాలన్నీ పోతాయని ఒకవైపు చెబుతారని, మరోవైపు అదే టెక్నాలజీ ని అభివృద్ధి చేస్తున్నామని గర్వంగా ప్రకటిస్తున్నారని అన్నారు. ఉద్యోగాలే పోతాయంటే ఏఐ విజయాన్ని ఎవరు కోరుకుంటారని ప్రశ్నించారు. ఏఐ రంగం గురించి మాట్లాడుతున్న తీరువల్లే ప్రజల విశ్వాసం దెబ్బతిన్నదని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళన ప్రజల్లో బలపడిందని, అందుకే ఏఐపై అనుమానాలు పెరుగుతున్నాయని చెప్పారు. కాలేజీల్లో ఏఐ గురించి మాట్లాడితే వ్యతిరేక స్పందన రావడం కూడా ఈ పరిస్థితికి నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ఏఐవల్ల సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలు కనిపించాల్సిన అవసరం ఉందని నాదెళ్ల సూచించారు. ఉదాహరణకు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తే స్థానిక ఉపాధి, పన్ను ఆదాయం, పాఠశాలలు, మౌలిక వసతుల వంటి రంగాలకు ఎలా మేలు జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాదెళ్ల అన్నారు. ఏఐ మనుషుల ఉద్యోగాలను లాక్కోవడానికి కాకుండా కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి ఉపయోగపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఏయే కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయో గుర్తించడం, వాటికి తగిన వేతనాలు నిర్ణయించడంలో కూడా ఏఐ కీలకపాత్ర పోషించగలదని తెలిపారు.

## పరిమితి మించితేనే..



**జూలై 25, (తరంగాలు):** 'పామాయిల్' మాట వినిపించగానే చాలామంది విష తుల్యంగా భావించి దాంతో చేసిన ఆహారాన్ని వెంటనే పక్కన పెట్టేస్తున్నారు. అంతలా ప్రభావితం చేశారు మరి నేటి సోషల్‌మీడియా సైంటిస్టులు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా నమ్మాల్సిన అవసరం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక నూనె ఆరోగ్యకరమా కాదా అనేది నూనె పేరును చూసి కాకుండా.. దాన్ని ఎలా వాడుతున్నాం, ఎంత మోతాదులో తీసుకుంటున్నాం.. ఆహారపు అలవాట్లు ఎలా ఉన్నాయన్న దానిపై ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు. పామాయిల్ విటమిన్-ఇ తోపాటు శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలు కూడా ఉంటాయి. అలా అని పరిమితికి మించి తీసుకోమని కాదు. అన్ని రకాల నూనెలను మారుస్తూ, పరిమిత మోతాదులో వాడటం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఒక రకమైన నూనెను మంచిదని, మరోదాన్ని చెడ్డదని ముద్ర వేయడం శాస్త్రీయంగా సరైన విధానం కాదని చెబుతున్నారు. ముఖ్యంగా ఇంట్లో తయారుచేసిన సమతుల ఆహారం, తక్కువగా వేయించిన పదార్థాలు, నూనెను నియంత్రించి వాడటమే ఆరోగ్యానికి అసలు మంత్రం అని గుర్తుచేస్తున్నారు. ఆహారంపై నిర్ణయాలు తీసుకునే ముందు సోషల్ మీడియా ట్రెండ్స్‌ను కాకుండా సైంటిఫిక్ ఆధారాలను నమ్మాలని వైద్యులు సూచిస్తున్నారు. వస్తున్న ప్రతి కంటెంట్‌ను నమ్మి, యదార్థాలను సరిచూసుకోకుండా, వారి విద్యార్హతతో సంబంధంలేని అంశాలను భయంతో ఫాలో అవ్వడం కూడా మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. ఒక్క పదార్థాన్ని చూసి తీర్పు చెప్పడం కాదు... మొత్తం ఆహారపు జీవనశైలే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది అని గ్రహించాలి.

### నల్గొండ పట్టణాన్ని

# సూపర్ సిటీగా తీర్చి దిద్దుతా

- హైదరాబాద్ మాదిరిగా నల్గొండలో రోడ్ల అభివృద్ధి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ జూలై 25, తరంగాలు :** నల్గొండ పట్టణాన్ని సూపర్ సిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రం, మర్రిగూడ జంక్షన్ వద్ద నామ్ రోడ్డుపై 65 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మర్రిగూడ ఫ్లైఓవర్ జంక్షన్ ను హైదరాబాద్ ఫ్లై ఓవర్ ల మాదిరిగా పెయింటింగ్స్, ఆర్ట్స్,ప్రముఖుల చిత్రాలతో మనసుకు ఆహ్లాదాన్ని కలిగించేలా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. మర్రిగూడ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ వద్ద అందరికీ తెలిసే విధంగా పేర్లు తెలిపే బోర్డ్ ల్ తో పాటు, ఇండికేటర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల ఆక్సిడెంట్లు తగ్గే అవకాశం ఉందని, నల్గొండ పట్టణ వాసులు కాలుష్యం బారిన పడకుండా అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఇదివరకే 750 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. చర్లపల్లి మర్రిగూడెం తో పాటు, మరికొన్ని చుట్టుపక్కల గ్రామాలలో రోడ్లు,డ్రైన్ల అభివృద్ధికి గాను మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్లే వేసేందుకు 300 కోట్ల రూపాయలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు కు ప్రతి పాదనలు సమర్పించినట్లు మంత్రి వెల్లడించారు. రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ రానుందని వాటి తెలిపారు. రోడ్ల నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు నష్టపోకుండా గతంలో ఎవరూ చెల్లించని విధంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని మంత్రి వెల్లడించారు. పట్టణంలో ఇటీవలే తాగునీటి పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయించడం జరిగిందని, మరో 290 కోట్ల రూపాయల మంజూరుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ,నెల రోజుల్లో మంజూరు వస్తుందని ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నల్గొండ పట్టణాన్ని సూపర్ సిటీగా తీర్చి దిద్దుతానని ఇదివరకే చెప్పడం జరిగిందన్నారు. నల్గొండ నియోజకవర్గంలో డబుల్ రోడ్ల నిర్మాణంతో పాటు, అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లెముల వద్ద మినీ ట్యాంక్బండ్ అభివృద్ధి, బక్కతాయికుంట పై భాగంలో 7 కోట్లతో చెరువు పనులకు, అలాగే పట్టణానికి అవసరమైన అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా రాష్ట్రంలో అన్ని హ్యాం రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామని, గతంలో మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబల్ రోడ్లు లేవని ,తమ హయాంలో వీటిని చేపట్టడం జరుగుతున్నదని, నల్గొండ-దేవర కొండ 4 లైన్ల హ్యాం రోడ్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపన చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా ఇలాంటి డబల్ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. దీని ద్వారా తెలంగాణలో ఆర్ అండ్ బి శాఖను రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. అభివృద్ధితో పాటు ,విద్య, వైద్య రంగాలలో నిరుపేదలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి తెలిపారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,స్థానిక కార్పొరేటర్ పెరిక స్వాతి మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బొడ్డుపల్లి లక్ష్మి,గుమ్మల జానకి, నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకురి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి ,డిఈ గణేష్,ఏ ఈ లు, తహసీల్దార్ పరుశురాం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఒడిశా నుంచి గంజాయి – వీడ్ హాష్ ఆయిల్ స్మగ్లింగ్



- 8 మంది అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**నల్గొండ ప్రతినిధి , జూలై 25, (తరంగాలు):** ఒడిశా నుంచి గంజాయి, వీడ్ హాష్ ఆయిల్‌ను అక్రమంగా తరలిస్తూ యువతను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను నల్గొండ వన్‌టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో 8 మంది నిందితులను, ఒక మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రత్యేక ఆదేశాల మేరకు, డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మునుగోడు బైపాస్ రోడ్డులోని ఖాళీ స్థలంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని తెలుసుకున్న పోలీసులు దాడి నిర్వహించారు. పోలీసులను గమనించిన నిందితులు పరారయ్యేందుకు ప్రయత్నించగా, 8 మందిని, ఒక మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

### సీజ్ చేసిన వస్తువులు

పోలీసులు నిందితుల వద్ద నుంచి రూ.90 వేల విలువైన 12 కిలోల గంజాయి, రూ.1 లక్ష విలువైన 500 ఎంఎల్ వీడ్ హాష్ ఆయిల్, ఒక డమ్మీ తుపాకీ, బటన్ కత్తి, అలాగే ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.

### దర్యాప్తులో వెల్లడైన వివరాలు

ప్రధాన నిందితులు కస్పరాజు నాగరాజు, గంటెకంపు మధు గతంలోనే పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బైక్‌లను దొంగిలించి వాటిని ఒడిశాలోని ప్రధాన సరఫరాదారుకు ఇచ్చి, బదులుగా గంజాయి, వీడ్ హాష్ ఆయిల్ కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. తీసుకొచ్చిన గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి కళాశాల విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధమైనట్లు పోలీసులు తెలిపారు. అవసరమైతే బెదిరింపులకు పాల్పడేందుకు డమ్మీ తుపాకీ, బటన్ కత్తిని వెంట తీసుకెళ్లినట్లు నిందితులు అంగీకరించినట్లు వెల్లడించారు.

### ఎస్పీ హెచ్చరిక


ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని అన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. గంజాయి విక్రయాలు లేదా అక్రమ రవాణాపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు ముత్తయ్య, సంపత్‌తో పాటు సిబ్బంది శ్రీనివాస్, శేఖర్, రబ్బాని, శంకర్, ఆంజనేయులు, అంజద్, కిరణ్, అంజయ్య, మహేష్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## ఆగస్టు 15 నుంచి రెడ్ల రేపాకలో సంపూర్ణ మద్య నిషేధం

- గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం..
- గ్రామస్తులందరి సహకారంతో అమలుకు నిర్ణయం

యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై 25 (తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో ఆగస్టు 15 నుంచి సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేయాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని గ్రామంలో మద్యం వినియోగాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరంపై చర్చించారు. గ్రామంలో శాంతి, కుటుంబ సంక్షేమం, యువత భవిష్యత్తు దృష్ట్యా సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేయాలని అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ తీర్మానాన్ని స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్, ఉపసర్పంచ్ కోమల కుమార్, వార్డు సభ్యులు గణేష్, మధు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, నల్ల మల్లమ్మ, సజీనా, చాంద్ పాషా, మెరుగు మల్ల నిర్మలతో పాటు గ్రామస్తులు ఎండీ జానీ, పంతం శ్రీనివాస్, బద్దం నరసింహ, ఎండీ హైమాద్, సుంకరి నవీన్, గడిపల్లి పోశయ్య, జువ్వగాని నరసింహ, మార్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, యువత సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## శరీరంలో వేడి అధికంగా ఉన్నవారు తాగాల్సిన రెండు అద్భుతమైన పానీయాలు ఇవే.. ఏంటంటే..



పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, గాలుల కారణంగా హీట్ స్ట్రెస్ సమస్యలు అధికమవుతున్నాయి. దీంతో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు చాలా మంది సంప్రదాయ పానీయాలైన ఖస్ షర్బత్ (వెటివర్ షర్బత్), గులాబ్ షర్బత్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ రెండు పానీయాలను మితంగా తీసుకుంటే శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా హీట్ స్ట్రెస్ ప్రభావాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే ప్రతి ఒక్కరికీ ఇవి ఒకే విధంగా పనిచేయవని, ఆరోగ్య పరిస్థితిని బట్టి తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఖస్ షర్బత్‌ను వెటివర్ (ఖస్) వేర్లతో తయారు చేస్తారు. ఆయుర్వేదంలో దీనిని సహజ శీతలకారకంగా పేర్కొంటారు. తక్కువ చక్కెరతో ఇంట్లో తాజాగా తయారుచేసిన ఖస్ షర్బత్ శరీరానికి అనేక ప్రయోజనాలు అందిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.

### శరీర ఉష్ణోగ్రత తగ్గేందుకు..

ఖస్ షర్బత్‌ను మితంగా తీసుకుంటే బయట ఉష్ణోగ్రతల వల్ల పెరిగే శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే వేడి కారణంగా వచ్చే అలసట, నీరసం తగ్గించడంలో కూడా తోడ్పడే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. గులాబ్ షర్బత్‌ను తినదగిన గులాబీ రేకుల సారంతో తయారు చేస్తారు. ఇది ఖస్‌తో పోలిస్తే తేలికపాటి శీతల ప్రభావాన్ని కలిగి ఉంటుంది. శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థకు ఉపశమనం కలిగించడంలో కూడా సహాయపడుతుంది. పాలను కలిపి లేదా తగిన మోతాదులో తీసుకుంటే గులాబ్ షర్బత్ శరీరానికి తేమను అందించడంలో ఉపయోగపడుతుంది. వేడి కారణంగా మందగించే జీర్ణక్రియకు తోడ్పడటంతో పాటు శరీరానికి, మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇందులో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందించి హీట్ స్ట్రెస్ నుంచి కోలుకోవడంలో సహాయపడతాయని వెల్లడైంది.

### తేడాలేమిటి..

ఈ రెండు షర్బత్‌ల మధ్య కొన్ని ముఖ్యమైన తేడాలు ఉన్నాయి. ఖస్ షర్బత్ శరీరాన్ని బలంగా చల్లబరచే గుణం కలిగి ఉండి, హైడ్రేషన్‌ను మెరుగుపరుస్తుంది. దీనికి మట్టి వాసనతో కూడిన ప్రత్యేక రుచి ఉంటుంది. గులాబ్ షర్బత్ మాత్రం తేలికపాటి శీతల ప్రభావంతో పాటు తీపి, పూల సువాసన కలిగిన రుచిని అందిస్తుంది. హైడ్రేషన్ పరంగా ఇది మోస్తరు స్థాయిలో ఉపయోగపడుతుంది. తీవ్రమైన ఎండలు, హీట్ ఎగ్జాషన్ వంటి పరిస్థితుల్లో ఖస్ షర్బత్ మరింత అనుకూలంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. సాధారణ వేసవి వేడి, జీర్ణవ్యవస్థకు ఉపశమనం, రోజువారీ హైడ్రేషన్ కోసం గులాబ్ షర్బత్ మంచి ఎంపికగా చెబుతున్నారు. అయితే ఈ రెండు షర్బత్‌లను కూడా పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. మార్కెట్లో లభించే షర్బత్‌లలో చక్కెర అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. మధుమేహంతో బాధపడేవారు వీటిని తీసుకునే ముందు జాగ్రత్త వహించాలి. అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతోపాటు జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

### ఇంట్లోనే తయారు చేసి తాగాలి..

గరిష్ఠ ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే ఇంట్లోనే నాణ్యమైన పదార్థాలతో షర్బత్ తయారు చేసుకోవడం మంచిది. ఉదయం మధ్య సమయంలో లేదా మధ్యాహ్నం తీసుకుంటే శరీరానికి ఎక్కువ ఉపయోగం ఉంటుంది. అధిక చక్కెర కలిగిన షర్బత్‌లకు బదులుగా తక్కువ చక్కెరతో తయారుచేసిన వాటినే ఎంచుకోవడం ఉత్తమం. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఖస్ షర్బత్ లేదా గులాబ్ షర్బత్ ఎంపిక వ్యక్తిగత అవసరాలు, ఎండ తీవ్రత, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. అయితే హీట్ స్ట్రెస్ నుంచి రక్షణ కోసం కేవలం ఈ పానీయాలపైనే ఆధారపడకుండా తగినంత నీరు తాగడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు పాటించడం కూడా అంతే ముఖ్యమని సూచిస్తున్నారు.

## కొబ్బరి బూరెలు



### కావలసిన పదార్థాలు

బియ్యం: రెండు కప్పులు, పచ్చికొబ్బరి: అర కప్పు, బెల్లం: ఒకటిన్నర కప్పు, నువ్వులు: పావు కప్పు, వంటసోడా: అర టీస్పూన్, యాలకుల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

### తయారీ విధానం

ముందుగా బియ్యాన్ని బాగా కడిగి రోజంతా నాన బెట్టాలి. నీళ్లు వంపిన బియ్యాన్ని ఆరబెట్టి పిండి పట్టుకుని జల్లించాలి. మందపాటి గిన్నెలో బెల్లం ముదురుపాకం పట్టుకోవాలి. తర్వాత ఆ గిన్నెను దింపి యాలకుల పొడి, వంటసోడా, నువ్వులు, పచ్చికొబ్బరి వేసి కొద్దికొద్దిగా పిండి వేస్తూ బాగా కలపాలి. పిండి ఆరిపోకుండా మూతపెట్టి కొద్దికొద్దిగా తీసుకుంటూ బూరెలు ఒత్తుకోవాలి. వాటిని వేడివేడి నూనెలో కాల్చుకుంటే నోరూరించే కొబ్బరి బూరెలు సిద్ధం.

### చేనేత రంగ అభివృద్ధిలో

# సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకం

- చేనేత కార్మికుల అభ్యున్నతికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ, జులై 25, తరంగాలు :** చేనేత కార్మికుల అభ్యున్నతికి సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అధితి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత కళ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, మన అస్తిత్వానికి ప్రాణవాయువు లాంటిది. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి నేసే అద్భుతమైన వస్త్రాలు మన రాష్ట్రానికి దేశస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకు వచ్చిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, వారి జీవనోపాధి బలోపేతానికి రాష్ట్ర





ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా వారికి అందేలా సహకార సంఘాలు బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. చేనేత రంగ అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న మంత్రి, చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం కల్పించడం, కార్మికులకు ఉపాధి అవకాశాలను విస్తరించడం, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించే కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగాచేసుకొని పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్, చర్లపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ముషం రవి, ఉపాధ్యక్షుడు గంజి రమేష్, కార్యదర్శి గంజి రమేష్, కోశాధికారి శేషమ్మ, డైరెక్టర్లు రాపోలు గణేష్, చిట్టిప్రోలు రమేష్, కటకం వెంకటేశ్వర్లు, గంజి వెంకమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి

- మాటూరి బాలరాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి జూలై 25 తరంగాలు**

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10వ తేదీన జరుగు జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి ల అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ విధానాలు - పర్యవసనాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక, రైతు, కూలీలకు వ్యతిరేకంగా విధానాలను అనుసరిస్తుందన్నారు అందులో భాగంగానే లేబర్ కోడుల అమలు కు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందని, విద్యుత్ సవరణ బిల్లు 2025 విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారన్నారు. రోజువారి పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చిందన్నారు, సమ్మె హక్కును కాలురాస్తూ ఆంక్షలు విధించారని, కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ కష్టతరం చేశారని ఉద్యోగ భద్రతను పాత్ర వేశారని విమర్శించారు. భారతదేశంలో



ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ లకు వస్తుండగా కనీస మద్దతు ధరలు అమలు జరుపకపోవడం వల్ల రైతులకు ఏటా రూపాయలు 4 లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని అనేక సంవత్సరాలు నుంచి కొట్లాడుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో ఏర్పడిన మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా పథకం పేరును మారుస్తూ రాష్ట్రాలపై 40% నిధుల భారాన్ని మోపుతుందన్నారు. ఇలాంటి కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమాన్ని ఆగస్టు 10వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 6న వలిగొండలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,కలుకూరి రామచంద్రర్,ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు,సిఐటియు వివిధ రంగాలకు చెందిన నాయకులు హమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ని జంగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి, మండల నాయకులు చేగురి నగేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మల్ల బీరప్ప,పోలెపాక శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కల్కూరి ముత్యాలు, మద్దెల శంకరయ్య, కొండూరు సత్తయ్య, గంగాపురం వెంకటేశం, ఉంద్రాటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎక్కువసేపు టీవీ చూస్తున్నారా?

# మెదడు ఆరోగ్యంపై ప్రభావం !

- అధ్యయనం ఏమి చెబుతోంది?

'అల్జీమర్స్ అండ్ డిమెన్షియా' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో సుమారు 1,700 మంది మధ్య వయస్కుల టీవీ చూసే అలవాట్లను పరిశీలించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత వారి మెదడు ఎంఆర్ఐ స్కాన్‌లను విశ్లేషించి కొన్ని ఆసక్తికర విషయాలను గుర్తించారు.

### ఎక్కువ టీవీ చూసేవారిలో కనిపించిన మార్పులు

జ్ఞాపకశక్తిపై ప్రభావం: జ్ఞాపకాలను నిల్వ చేసే మెదడు భాగం పరిమాణం తగ్గినట్లు గుర్తించారు.

ఫ్రంటల్ లోబ్‌లో మార్పులు: ఆలోచించడం, ప్రణాళికలు రూపొందించడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి పనులకు ఉపయోగపడే ఫ్రంటల్ లోబ్‌లో కూడా సంకోచం కనిపించింది.

ఆక్సిపిటల్ లోబ్‌పై ప్రభావం: చూసే దృశ్యాలను విశ్లేషించే ఆక్సిపిటల్ లోబ్ పరిమాణం కూడా కొంత తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు.

శ్వేత పదార్థంపై ప్రభావం: మెదడులోని శ్వేత పదార్థంలో మార్పులు కనిపించాయి. ఇవి వయసు పెరిగే కొద్దీ జ్ఞాపకశక్తి సమస్యలు, పక్షవాతం, చిత్తవైకల్యం వంటి సమస్యల ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ అధ్యయనంలో మరో ముఖ్యమైన విషయం బయటపడింది. ఎక్కువసేపు కూర్చోవడమే ప్రధాన కారణం కాదని పరిశోధకులు తెలిపారు. కార్యాలయాల్లో ఎక్కువసేపు కూర్చొని మానసిక శ్రమ అవసరమయ్యే పనులు చేసే వారిలో ఇలాంటి ప్రభావం కనిపించలేదు.



అయితే ఎలాంటి మానసిక చురుకుదనం లేకుండా గంటల తరబడి టీవీ చూడటం మాత్రం మెదడుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. చదవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం, పజిల్స్ పరిష్కరించడం, ఇతరులతో చర్చించడం వంటి పనులు మెదడును చురుకుగా ఉంచుతాయని తెలిపారు.

### టీవీ చూస్తే మతిమరుపు వస్తుందా?

టీవీ చూడటం వల్లే నేరుగా మతిమరుపు వస్తుందని ఈ అధ్యయనం చెప్పడం లేదు. అయితే ఎక్కువసేపు టీవీ చూడడం, మెదడులో కొన్ని మార్పుల మధ్య సంబంధం ఉండొచ్చని మాత్రమే సూచిస్తోంది. మెదడు ఆరోగ్యంపై శారీరక వ్యాయామం, ఆహారపు అలవాట్లు, నిద్ర, రక్తపోటు, సామాజిక సంబంధాలు కూడా ప్రభావం చూపుతాయని పరిశోధకులు తెలిపారు.

### మెదడును ఆరోగ్యంగా ఉంచాలంటే..

రోజూ పుస్తకాలు చదవాలి. పజిల్స్, సుడోకు వంటి మెదడుకు వ్యాయామం ఇచ్చే ఆటలు ఆడాలి. కొత్త భాష లేదా సంగీత వాయిద్యం నేర్చుకోవాలి. రోజూ వ్యాయామం లేదా వాకింగ్ చేయాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులతో తరచూ మాట్లాడాలి. స్క్రీన్ ముందు గడిపే సమయాన్ని పరిమితం చేయాలి.

# ఘనా,నీలపతాకా నిత్య అలంకరణలో అమ్మవారు






- తొలి ఏకాదశి సందర్భంగా భద్రకాళీ అమ్మవారికి భక్తుల వెల్లువ
- శాకంభరీ నవరాత్రుల్లో 11వ రోజు ఘనా, నీలపతాకా నిత్య అలంకారాలతో ప్రత్యేక పూజలు



**వరంగల్ ప్రతినిధి, జులై 25,తరంగాలు** :ఘనా,నీలపతాకా నిత్య అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు పదకొండవ రోజుకు చేరుకున్నాయి. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నిత్యాహ్నికాలు పూర్తయిన అనంతరం తిథి మండల దేవతా యజ్ఞంలో భాగంగా కాళీ క్రమానుసారం అమ్మవారి ఉత్సవమూర్తులను ఘనా రూపంలో, షోడశీ క్రమానుసారం నీలపతాకా నిత్య స్వరూపంలో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషు తెలిపిన వివరాల ప్రకారం, దశమహావిద్యల్లో ఆద్యవిద్య అయిన కాళీ సపర్యలో ఏకాదశి అధిదేవత ఘనా. ఈమె మేఘాలను ప్రసన్నం చేసి సకాలంలో వర్షాలు కురిసేలా అనుగ్రహిస్తుందని, అతివృష్టి, అనావృష్టి లేకుండా సువృష్టి కలిగి ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు ఆమె కటాక్షం అవసరమని తెలిపారు. అలాగే నీలపతాకా నిత్య దేవి వర్షాలకు ఆటంకం కలిగించే అసుర శక్తులను నిర్మూలించే దేవతగా ఆరాధించబడుతుందని వివరించారు. తొలి ఏకాదశి నుంచి విష్ణుమూర్తి పాలకడలిలో శేషతల్పంపై చాతుర్మాస్య నిద్రలోకి వెళ్తారని, ఈ నాలుగు నెలలు జగన్మాత పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సుఖశాంతులు ప్రసాదిస్తుందని విశ్వాసమన్నారు. అందువల్ల ఈ కాలంలో గణపతి, శంకరుడు, అమ్మవారి ఆరాధనకు విశేష ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, వరంగల్--హనుమకొండ జిల్లాల పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రామల సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, మహామండపంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయమూర్తులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ తదితరులు ఉన్నారు.



## అనారోగ్యానికి గురయిన అభిజిత్ దీప్కే

### టైఫాయిడ్ వచ్చిందని స్వయంగా వెల్లడి



న్యూఢిల్లీ,జూలై25 కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో జవాబుదారీ తనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. 'అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని మీ అందరికీ తెలుసు. అందుకే రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలందరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. మీ వల్లే ఈ ఉద్యమం ఇంత విజయవంతమైంది. మీ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు మీ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది' అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

- మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య



న్యూఢిల్లీ,జూలై25:దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏ
కు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో మారుతున్న పరిణామాలు

### ఢిల్లీ నుంచి మహా సిఎం ఫడ్నవీస్‌కు పిలుపు

### మంత్రివర్గంలో మార్పులపై ఊహాగానాలు

న్యూఢిల్లీ,జులై 25 మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో న్యూఢిల్లీలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఢిల్లీ రావాలని మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌కు అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం షిండేకు కూడా ఢిల్లీ పెద్దల నుంచి పిలుపు వచ్చింది. కీలక నేతలకు హైకమాండ్ నుంచి పిలుపు రావటంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాత న్యూఢిల్లీలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఢిల్లీకి రావాలని మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌కు అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం షిండేకు కూడా ఢిల్లీ పెద్దల నుంచి పిలుపు వచ్చింది. కీలక నేతలకు హైకమాండ్ పిలుపుతో రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. కేంద్రం భారీ మార్పులకు సిద్ధం అవుతోందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ దిశగా శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర లో సీఎం మార్పు జరుగబోతోందని అన్నారు. ఫడణవీస్‌కు కేంద్ర విద్యాశాఖను ఇవ్వబోతున్నారని చెప్పారు. కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ కొంత కాలంగా వాయిదా పడుతున్న విషయం తెలిసిందే. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే ఇందుకు సంబంధించిన కసరత్తు పూర్తి చేయాలని కేంద్రం భావించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే, ప్రధాని విదేశీ పర్యటనల కారణంగా ఈ ప్రక్రియ కొంతకాలం పాటు వాయిదా పడినట్టు సమాచారం. ఇక పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రధాన్ సహా ఇతర మంత్రులు తప్పుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఈలోపు విద్యార్థుల నిరసనలు మిన్నంటాయి. విపక్షాల నిరసనల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా పార్లమెంటు కూడా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండానే వాయిదా పడుతోంది. తాజాగా విద్యాశాఖ మంత్రి తప్పుకోవడంతో ఆ శాఖ ఎవరికి కేటాయిస్తారన్న ఉత్కంఠ మొదలైంది. ఇతర ప్రభుత్వ శాఖల విషయంలో ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకుంటుందా అన్న చర్చ జరుగుతోంది.

# హెచ్ఐవీ,ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హెచ్ఐవీ నియంత్రణపై వైద్యాధికారులు, కౌన్సిలర్లతో సమీక్షా సమావేశం




**హనుమకొండ ప్రతినిధి, జులై 25,తరంగాలు** : మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమ లక్ష్యానికి అనుగుణంగా డిసెంబర్ 1, 2027 నాటికి హెచ్ఐవీ ఎయిడ్స్ పూర్తి నియంత్రణకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశంలో హెచ్ఐవీ నివారణ, ఎయిడ్స్ నియంత్రణ చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు కౌన్సిలర్లతో , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు, నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే వివరాలను అధికారులు, కౌన్సిలర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హై రిస్క్ గ్రూపు ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హెచ్ఐవీ బారీనపడిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి కొరకు ప్రభుత్వం ఏఆర్టీ మందులను ఉచితంగా అందిస్తుందని, ప్రతి హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే అందరిలాగే ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జిల్లాలో హెచ్ఐవి ఉన్న ప్రతి వ్యక్తికి ఏఆర్టి సేవలు అందాలని, మందులు వాడుతున్న వారికి వైరల్ శాతాన్ని పూర్తిగా తగ్గించేటట్టుగా అందరూ కృషి చేయాలని సూచించారు. ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేయడం ద్వారా, సరైన మందుల వాడకంతో పుట్టబోయే పిల్లలకు రాకుండా చేయవచ్చన్నారు. మొబైల్ టెస్టింగ్ వ్యాన్ సేవలను హైరిస్కు మరియు దూర ప్రాంతాలలో ఉపయోగించుకోవాలన్నారు. ఐ సి టి సి కౌన్సిలర్లు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హైరిస్క్ వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ మరియు టెస్టులను ఎక్కువగా నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయని ప్రతి గర్భిణీ స్త్రీ 12 వారాల లోపు పరీక్ష నిర్వహించేలా చూడాలని ఒకవేళ పాజిటివ్ వచ్చినట్లయితే తల్లి నుండి బిడ్డకు సోకకుండా కాపాడవచ్చు అన్నారు. ప్రత్యేకంగా హైరిస్క్ గా గుర్తించిన ప్రాంతాల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఏఆర్టి సెంటర్ వైద్యులు డాక్టర్ సూర్యప్రకాష్ ,డాక్టర్ హంపి, డాక్టర్ అనిరుద్,జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, డాప్కో రామకృష్ణ, కమలాకర్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిటిసి కౌన్సిలర్లు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలతోనే అధిక ఆదాయం సాధ్యం





## ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

## ఐనవోలు మండలంలో పెసర,ఆయిల్పామ్, మామిడి తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ ప్రతినిధి, జూలై 25, తరంగాలు : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.

శనివారం ఐనవోలు మండలం సింగారం, పున్నేలు గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, రైతులు సాగు చేస్తున్న పెసర, ఆయిల్‌పామ్ పంటలతో పాటు మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సింగారం గ్రామానికి చెందిన రైతు ఆకారపు పురుషోత్తం రెడ్డి మూడు ఎకరాల్లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి వినియోగంతో పెసర పంటను సాగు చేయడాన్ని కలెక్టర్ అభినందించారు. అనంతరం రైతులతో మాట్లాడి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులుగా ఏయే పంటలు అనుకూలంగా ఉంటాయో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పెసర, మినుములు, కందులు వంటి పంటలకు తక్కువ నీరు అవసరమవుతుందని, 60--70 రోజుల్లో దిగుబడి రావడంతో పాటు మార్కెట్లో మంచి ధర కూడా లభిస్తోందని తెలిపారు. ఈ పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.అనంతరం పున్నేలు గ్రామంలో రైతు వేల్పుల రమేష్ ఆరున్నర ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను కలెక్టర్ పరిశీలించారు. పంట సాగు కాలం, దిగుబడి, ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన రైతు రాజారపు బాలరాజు కూడా ఆయిల్‌పామ్ మొక్కలు నాటినట్లు కలెక్టర్‌కు తెలిపారు.అలాగే రైతు రవికిరణ్ రెడ్డి మూడు ఎకరాల్లో సాగు చేస్తున్న మామిడి తోటను సందర్శించి తోట నిర్వహణ, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో వరి, పత్తి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమయ్యే పంటల కంటే పెసర, మినుములు, కందులు, వేరుశెనగ, పొద్దుతిరుగుడు, పచ్చజొన్న వంటి ఆరుతడి పంటలు రైతులకు మరింత ప్రయోజనకరమని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయిల్‌పామ్ దీర్ఘకాలికంగా రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని, అనుకూల ప్రాంతాల్లో రైతులు ఈ పంట సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే పెసర, ఆయిల్‌పామ్ సాగు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న రైతులను అభినందిస్తూ, ఇతర రైతులు కూడా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం కూడా పెసర, మినుములు, కందుల విత్తనాలను సబ్సిడీపై అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ ఏడీ ఆదిరెడ్డి, ఉద్యాన శాఖ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?



న్యూఢిల్లీ,జూలై25 విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకియ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు-నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళు లర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది. పరీక్షలో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. అయితే, కేంద్ర మంత్రులే జంతర్ మంతర్ లేదా నిరసన ప్రాంతానికి సమీపంలోని వేదికకు రావాలని కాక్రోచ్ పార్టీ స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటుండగా, రానున్న రోజుల్లో ఈ అంశంపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యమం పక్కదాని పట్టకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అభిజిత్ దీప్కేతో పాటు, ఆయన అనుచరులపై ఉంది.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి , జూలై 25, తరంగాలు :**
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం హన్మకొండ లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

## టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..

టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోం ది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచన లో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రద˘ర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది. ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కాలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికీ ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దాంతోనే గంభీర్‌తో అత్యవసర సమావేశానికి బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వైఖరిపై కూడా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. కాకపోతే అతనికి మరికొన్ని సిరీస్‌ల వరకు అవకాశం ఇవ్వవచ్చు. 2026 ఆసియా గేమ్స్‌లో భారత్ గోల్డ్ మెడల్ సాధిస్తే అతనిపై ఉన్న ఒత్తిడి తగ్గనుంది.

## శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

### రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!?

జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికా తో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది. శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు. నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండుగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

# బీరప్ప బోనాల వేడుకలకు సమ్మయ్య గౌడ్ చేయూత



బీరప్ప కురుమ సంఘానికి 70 టీ-షర్ట్స్ అందజేత



**కేసముద్రం, జూలై 25, తరంగాలు :**
తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి దేవస్థానంలో బీరప్ప కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి బీరప్ప కురుమ సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందించి సంఘ సభ్యులకు 70 టీ-షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాల పరిరక్షణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సమాజ సేవే తన లక్ష్యమని, గ్రామాల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ అండగా నిలుస్తానని పేర్కొన్నారు. బీరప్ప కురుమ సంఘం అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి టీ-షర్ట్స్ అందించిన సమ్మయ్య గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవ, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు పలుస పద్మ వెంకన్న (8వ వార్డు), తండా సంపత్ (9వ వార్డు), పలుస రాకేష్, ఎసల్ల సత్యనారాయణ, కొమ్మనబోయిన రంజిత్, సీలోజు విజేందర్‌తో పాటు బీరప్ప కురుమ సంఘం సభ్యులు యారా ముత్తయ్య, కంచ కట్టయ్య, కంకల శ్రీనివాస్, కంకల బీరయ్య, కంకల సుమన్, కంచ కుమారస్వామి, కంకల ఐలయ్య, కుండే రతన్, కుండే మహేందర్, అల్లి అశోక్, కంచ ఐలయ్య, కంకల కుమారస్వామి, కంకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తెలంగాణ కూచిపూడి కళాకారుల ప్రతిభకు జాతీయ వేదిక







అభినయ ఆర్ట్స్ జాతీయ కూచిపూడి నాట్య కళా మహోత్సవంలో నటరాజ డాన్స్ అకాడమీ విద్యార్థుల ఆకట్టుకునే ప్రదర్శన

**తిరుమల:జూలై 25, తరంగాలు :** శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో నిర్వహించిన అభినయ ఆర్ట్స్ జాతీయ కూచిపూడి నాట్య కళా మహోత్సవంలో హైదరాబాద్‌కు చెందిన నటరాజ డాన్స్ అకాడమీ విద్యార్థులు అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వారి ప్రతిభకు సభికుల నుంచి విశేష ప్రశంసలు లభించాయి.
ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానంలో అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాతీయ స్థాయి నాట్య మహోత్సవంలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి కళాకారులు పాల్గొంటారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ హైదరాబాద్ కుషాయిగూడకు చెందిన నటరాజ డాన్స్ అకాడమీ విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకురాలు, గురువు మౌనిక నర్సింగరావు మాట్లాడుతూ, ప్రతి ఏడాది తమ విద్యార్థులతో కలిసి తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అభినయ ఆర్ట్స్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని అన్నారు. తిరుమలలో కళాకారులకు కల్పించిన ఏర్పాట్లు, కళలకు లభిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బి.ఎన్. రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు భాను ప్రకాష్, తిరుమల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ నాగేంద్రతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కళాకారులను అభినందించారు. తెలంగాణకు చెందిన చిన్నారులు, యువ కళాకారులు జాతీయ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం రాష్ట్రానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.





## నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులు, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశం
- ఆపరేషన్ థియేటర్ త్వరగా ప్రారంభించాలని సూచన





**వరంగల్ ప్రతినిధి , జూలై 25, తరంగాలు :** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల, ఆసుపత్రిలో విద్యార్థులు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, హాస్టల్, వంటశాల, ఆసుపత్రి వార్డులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాల, ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు బీఎస్సీ నర్సింగ్ కళాశాల, జీఎంసీ, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ల కోసం వెయిటింగ్ షెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ విద్యా ప్రమాణాలు, హాస్టల్, భోజన వసతులు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్ ప్రారంభానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి అత్యంత త్వరలో ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనివల్ల రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. ఎస్. లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. దామోదరి బాయి, వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్స్) డా. కె. శ్రీదేవి, బీఎస్సీ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ, టీఎస్ఎంఐడీసీ సివిల్ ఇంజనీర్ నరేష్, విద్యుత్ శాఖ ఏఈ వేణు, వైద్యులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.